అక్షర దర్బార్
www.aksharadarbar.com
voice of the people
వెల ₹5
సోమవారం 7, ఏప్రిల్ 2025 | సంపుటి :02 | సంచిక :51 | పేజీలు :05

# అజ్ఞాతం వీడండి



- మావోయిస్టులకు సీపీ సన్ ప్రీత్ సింగ్ పిలుపు
- లొంగిపోయిన మహిళా మావోయిస్టుకు రూ. 4 లక్షల రివార్డ్ అందజేత

# శ్రీపాల్ రెడ్డి అనే నేను..



- టీచర్ ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం
- మరో ఆరుగురితో ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా ..

2లో..

# రూ.653 కోట్లతో టెండర్




5లో..

- దాఖలుకు తుది గడువు ఈ నెల 24వ తేదీ
- గూడప్పాడ్ – చెల్పూర్ వరకు 41 కిమీ ఫోర్ లేన్ రోడ్డు
- రెండు వైపులా తొమ్మిది దేసి మీటర్ల వెడల్పుతో రహదారి
- రోడ్డు మధ్యలో 1.5 నుంచి 2 మీటర్ల వెడల్పు డివైడర్
- వాగులపై వేర్వేరుగా ఔట్ ఇన్ బ్రిడ్జిలు
- మోరంచ వాగుపై పెరగనున్న వంతెనల హైట్
- మెయిన్ విలేజ్ ల వద్ద సెంట్రల్ లైటింగ్

సిరొంచ- గూడప్పాడ్ (ఆత్మకూర్) 363 నేషనల్ హైవే లో చెల్పూర్ నుంచి గూడప్పాడ్ వరకు ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణం కోసం రూ.653 కోట్లతో నేషనల్ హైవే (ఎన్ హెచ్) అధికారులు టెండర్ పిలిచారు. టెండర్ బిడ్ దాఖలు తుది గడువు ఈ నెల 24వ తేదీగా ప్రకటించారు. 41 కిమీ ఫోర్ లేన్ రోడ్డు, మధ్యలో డివైడర్, మెయిన్ విలేజీల వద్ద సెంట్రల్ లైటింగ్, మోరంచ, చలివాగులపై వంతెనల నిర్మాణం తదితర పనులను టెండర్ లో ప్రస్తావించారు. బడా కాంట్రాక్టు సంస్థలు ఈ టెండర్ దక్కించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో 24వ తేదీ తర్వాతే రూ.653 కోట్లతో చెల్పూర్ - గూడప్పాడ్ ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనుల టెండర్ ఏ కాంట్రాక్టు సంస్థకు దక్కిందనేది వెల్లడి కానుంది. టెండర్ ప్రక్రియ ముగియగానే దీన్ని పొందిన కాంట్రాక్టు సంస్థ అగ్రిమెంట్ చేసుకుని త్వరలోనే పనులను ప్రారంభించే అవకాశం ఉంది.

- అక్షరదర్బార్, హనుమకొండ

# రజతోత్సవ సభపై ఫోకస్..

- స్వయంగా రంగంలోకి కేసీఆర్
- ఇప్పటికే ఉమ్మడి జిల్లా నేతలకు దిశానిర్దేశం
- ఇవాళ ముఖ్య నాయకులతో కేటీఆర్ భేటీ..
- త్వరలోనే కార్యకర్తలతోనూ సమావేశం..
- ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసిన గులాబీ నేతలు
- సభకు బస్సులు పంపాలంటూ వినతిపత్రం
- జిల్లాల్లో ఎమ్మెల్యేల సన్నాహక సమావేశాలు

2లో..



# సిలిండర్‌కు రూ.50 పెంపు

- భారీగా పెరిగిన గ్యాస్ బండ ధర
- సామాన్యుడికి కేంద్రం ఊహించని షాక్
- పెట్రోల్, డీజిల్‌పై ఎక్సైజ్ డ్యూటీ పెంపు..
- రేపటి నుంచి అమల్లోకి కొత్త ధరలు..

2లో..



# చెరువులను చెరబడుతున్నారు..!

- చెరువుల్లో అడ్డగోలుగా మట్టి తవ్వకాలు
- పోతుల్వాయి శివారు చెరువులో అర్ధరాత్రి జోరుగా తవ్వకాలు
- ప్రశ్నార్థకంగా మారుతున్న చెరువుల మనుగడ
- మాకు సంబంధం లేదంటున్న అధికారులు
- సబ్ కలెక్టరైన ప్రత్యేక చొరవ చూపేనా..?



3లో..



సోమవారం
07.04.2025
www.aksharadarbar.com

అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక





## బీఆర్ఎస్ రజతోత్సవ సభపై

# ఫోకస్..

- స్వయంగా రంగంలోకి కేసీఆర్
- ఇప్పటికే ఉమ్మడి జిల్లా నేతలకు దిశానిర్దేశం
- ఇవాళ ముఖ్య నాయకులతో కేటీఆర్ భేటీ..
- త్వరలోనే కార్యకర్తలతోనూ సమావేశం..
- ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను కలిసిన గులాబీ నేతలు
- సభకు బస్సులు పంపాలంటూ వినతిపత్రం
- జిల్లాల్లో ఎమ్మెల్యేల సన్నాహక సమావేశాలు
- నగరంలో అమల్లోకి సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 ..
- వరంగల్ కమిషనరేట్ పరిధిలో పలు నిషేదాజ్ఞలు




అక్షరదర్బార్, వరంగల్: బీఆర్ఎస్ 25 ఏండ్ల ప్రస్థానాన్ని అద్భుతంగా ఆవిష్కరించే మహత్తర ఘట్టంపై గులాబీ దళం ప్రత్యేక దృష్టి సారించింది. ఏప్రిల్ 27న హనుమకొండ జిల్లా ఎల్కతుర్తిలో లక్షలాది మందితో నిర్వహించతలపెట్టిన రజతోత్సవ మహాసభను అత్యంత ప్రతిష్టాత్మకంగా భావిస్తూ ఏర్పాట్లలో నిమగ్నమైంది. అధినేత కేసీఆర్ ఆదేశాలతో పార్టీ నాయకులు, శ్రేణులు మహాసభ విజయవంతం కోసం సిద్ధమవుతున్నారు. సభ అనుమతుల కోసం ఇప్పటికే జిల్లా బాధ్యులు అధికారులకు దరఖాస్తు కూడా చేశారు. అయితే.. వరంగల్ పోలీస్ కమిషనరేట్‌లో అమలు చేస్తున్న సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అడ్డంకిగా మారినట్లు సమాచారం. పోలీసుల నుంచి ఇంత వరకు సభకు అనుమతి రాకపోవడం, సీపీ సన్‌ప్రీత్‌సింగ్ ఉత్తర్వులు జారీ చేయడంతో నేతల్లో అయోమయం నెలకొంది. ఈనేపథ్యంలోనే ఇవాళ హైదరాబాద్ తెలంగాణ భవన్‌లో కేటీఆర్ వరంగల్ జిల్లాకు చెందిన ముఖ్య నేతలతో సమావేశమవడం ప్రాధాన్యం సంతరించుకుంది. త్వరలోనే జిల్లాకు చెందిన కార్యకర్తలతో కూడా ఆయన భేటీ కానున్నట్లు సమాచారం. ఈక్రమంలోనే సభకు బస్సులు పంపాలని కోరుతూ ఆర్టీసీ ఎండీ సజ్జనార్‌ను బీఆర్ఎస్ నేతలు కలిసి వినతిపత్రం అందజేశారు.

### లక్షలాదిగా తరలి వెళదాం.. : ఎర్రబెల్లి

వర్ధన్నపేట నియోజకవర్గంలోని పర్వతగిరి మండలం కేంద్రంలోని నివాసంలో బీఆర్ఎస్ రజతోత్సవ సభకి జన సమీకరణపై ముఖ్య కార్యకర్తలతో మాజీ మంత్రి ఎర్రబెల్లి దయాకర్‌రావు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. సభను విజయవంతం చేయాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. బహిరంగ సభకు లక్షలాదిగా తరలి వెళదామని అన్నారు. మనం పార్టీ బలోపేతం కోసం పెద్దగా కష్టపడాల్సిన అవసరం లేదని, నాడు కేసీఆర్ చేసిన పనులే శ్రీరామరక్ష అన్నారు. మోస పూరిత హామీలతో అధికారంలోకి వచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం తీరును ప్రజల్లోకి తీసుకు వెళ్లాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపై ఉందన్నారు. కార్యకర్తలు ధైర్యంగా ఉండాలని, వారందరికీ అండగా నేనున్నాను భరోసా కల్పించారు. రానున్న స్థానిక ఎన్నికల్లో సత్తా చాటాలని పిలుపునిచ్చారు. రజతోత్సవ మహాసభను విజయవంతం చేయాల్సిందిగా కార్యకర్తలకు దిశానిర్దేశం చేశారు.

### పరకాల నుంచి 25 వేల మంది ..

ఈనెల 27న జరిగే బీఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంతం చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. సోమవారం పరకాల పట్టణ బీఆర్ఎస్ పార్టీ నాయకులతో సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ..ఈ నెల 27 నిర్వహించే రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని అన్నారు. రజతోత్సవ సభకు నియోజకవర్గం నుండి 25 వేల మంది పార్టీ శ్రేణులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. వార్డుల వారీగా సన్నాహక సమావేశాలు నిర్వహించాలని కార్యకర్తలకు సూచించారు. పార్టీ నాయకులు కొంతకాలం ఓపిగ్గా ఉండాలని, రానున్న రోజులు బీఆర్ఎస్ పార్టీవేనని అన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడొద్దని, మీకు అండగా నేనుంటానని అన్నారు. కార్యక్రమంలో పెద్ద సంఖ్యలో నాయకులు, కార్యకర్తలు హాజరయ్యారు.

## సభకు నో పర్మిషన్..

ఏప్రిల్ 27న సిల్వర్ జూబ్లీ వేడుకలను అట్టహాసంగా నిర్వహించేందుకు బీఆర్ఎస్ ఏర్పాట్లు చేసుకుంటోంది. వేడుకల్లో భాగంగా 10 లక్షల మందితో భారీ బహిరంగ సభకు సన్నద్ధమైంది. ఎల్కతుర్తి మండలంలో దాదాపు 13 వందల ఎకరాల్లో సభ కోసం పనులు కూడా ప్రారంభించింది. ఇప్పటికే స్థానిక రైతులతో అంగీకార ఒప్పందం కుదుర్చుకున్నారు. హనుమకొండ జిల్లా బీఆర్ఎస్ అధ్యక్షుడు వినయ్ భాస్కర్ ఆధ్వర్యంలో పార్టీ నేతలు సభ పర్మిషన్ కోసం కాజీపేట ఏసీపీ తిరుమల్‌ను సంప్రదించారు. సభ నిర్వహణకు సహకరించాల్సిందిగా వినతిపత్రం అందజేశారు. ఉన్నతాధికారుల దృష్టికి తీసుకెళ్లి అనుమతులపై క్లారిటీ ఇస్తారని ఏసీపీ చెప్పారు. సభకు అనుమతులు వచ్చినట్టేనలేని అంతా భావించి ఆ ఏర్పాట్లకు శ్రీకారం చుట్టి భూమి పూజ చేశారు. ఈనేపథ్యంలోనే వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో ఈ నెల 6 నుంచి వచ్చే నెల 5వ తేదీ వరకు సిటీ పోలీస్ యాక్ట్ సెక్షన్ 30 అమలులోకి వచ్చింది. వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో నెల రోజులపాటు ర్యాలీలు, సభలు, ఊరేగింపులు నిషేధిస్తున్నట్టు సీపీ సన్‌ప్రీత్ సింగ్ శనివారంరాత్రి ఉత్తర్వులు జారీచేశారు. బీఆర్ఎస్ సభ నిర్వహణ సమయంలోనే సభలు, ర్యాలీలు, ఊరేగింపులను నిషేధిస్తూ ఉత్తర్వులు ఇవ్వడంపై బీఆర్ఎస్ నేతలు, కార్యకర్తల్లో అయోమయం నెలకొంది.

## గ్యాస్ సిలిండర్‌పై

# రూ.50 పెంపు

- భారీగా పెరిగిన గ్యాస్ బండ ధర
- సామాన్యుడికి కేంద్రం ఊహించని షాక్
- పెట్రోల్, డీజిల్ పై ఎక్సైజ్ డ్యూటీ పెంపు..
- రేపటి నుంచి అమల్లోకి కొత్త ధరలు..



అక్షరదర్బార్, హైదరాబాద్: సామాన్య, మధ్య తరగతి ప్రజలకు కేంద్రం ఊహించని షాక్ ఇచ్చింది. గృహ వినియోగ సిలిండర్ ధరను ఒకేసారి ఏకంగా రూ.50 పెంచుతూ నిర్ణయం తీసుకుంది. కేంద్ర పెట్రోలియం శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ సోమవారం ఎల్‌పీజీ ధరలను రూ.50 పెంచుతున్నట్లు ప్రకటించారు. ఉజ్వల, సాధారణ కేటగిరీ వినియోగదారులకు గ్యాస్ ధరను పెంచినట్లు మంత్రి ప్రకటించారు. దీంతో 14.2 కేజీల ఎల్‌పీజీ సిలిండర్ ధర రూ.803 నుంచి రూ.853కి పెరగనున్నది. పెరిగిన సిలిండర్ ధరలు మంగళవారం నుంచి అమలులోకి రానున్నాయి. ఇదిలా ఉండగా.. కేంద్రం లీటర్ పెట్రోల్, డీజిల్‌పై రూ.2 ఎక్సైజ్ డ్యూటీని పెంచుతూ ఉత్తర్వులు జారీ చేసింది. అయితే, ధరల్లో ఎలాంటి మార్పులు ఉండవని పేర్కొంది. ఎక్సైజ్ డ్యూటీ పెరుగుదలతో పెట్రోల్, డీజిల్ రిటైల్ ధరల్లో.. పెరుగుదల ఉండదని చమురు మార్కెటింగ్ కంపెనీలు సమాచారం ఇచ్చినట్లు కేంద్ర పెట్రోలియం, సహజ వాయువుల మంత్రిత్వశాఖ సోషల్ మీడియా వేదికగా తెలిపింది. సోమవారం అర్ధరాత్రి తర్వాత పెంచిన ఎక్సైజ్ డ్యూటీ అమల్లోకి రానున్నట్లు వివరించింది. అంతర్జాతీయ మార్కెట్‌లో ప్రస్తుతం బ్యారెల్ ముడి చమురు ధర 60 డాలర్లుగా ఉందని కేంద్ర పెట్రోలియం, సహజవాయువు శాఖ మంత్రి హర్దీప్ సింగ్ పూరీ వెల్లడించారు.

# శ్రీపాల్ రెడ్డి అనే నేను..

- టీచర్ ఎమ్మెల్సీగా ప్రమాణ స్వీకారం
- మరో ఆరుగురితో ప్రమాణం చేయించిన మండలి చైర్మన్ గుత్తా ..

అక్షరదర్బార్, హైదరాబాద్: తెలంగాణ రాష్ట్ర శాసన మండలి వేదికగా నూతనంగా ఎన్నికైన ఎమ్మెల్సీలు సోమవారం ప్రమాణ్య స్వీకారం చేశారు. పట్టభద్రులు, టీచర్, ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ ఎన్నికల్లో కొత్తగా ఎనిమిది మంది ఎన్నికైన సంగతి తెలిసిందే. కాగా ఏడుగురు ఎమ్మెల్సీలు మాత్రమే ఇవాళ ప్రమాణస్వీకారం చేశారు. బీఆర్ఎస్ నుంచి ఎమ్మెల్సీగా ఎన్నికైన దాసోజు శ్రవణ్ మరోరోజు ప్రమాణ స్వీకారం చేస్తారని ఆ పార్టీ వర్గాలు తెలిపాయి. శాసన మండలి చైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి వారితో ప్రమాణస్వీకారం చేయించారు. ఎమ్మెల్యే కోటాలో కాంగ్రెస్ నుంచి విజయశాంతి, అద్దంకి దయాకర్, శంకర్‌నాయక్, సీపీఐ నుంచి నెల్లికంటి సత్యం, బీఆర్ఎస్ నుంచి దాసోజు శ్రవణ్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కరీంనగర్ పట్టభద్రులు, టీచర్ ఎమ్మెల్సీ ఎన్నికల్లో బీజేపీ అభ్యర్థులు అంజిరెడ్డి, మల్క కొమరయ్య విజయం సాధించారు. అలాగే వరంగల్, ఖమ్మం, నల్లగొండ టీచర్ ఎమ్మెల్సీ స్థానం నుంచి పీఆర్‌టీయూ



అభ్యర్థి శ్రీపాల్‌రెడ్డి గెలిచారు. కార్యక్రమానికి మంత్రి శ్రీధర్ బాబు, కేంద్ర మంత్రి కిషన్ రెడ్డి, రాజ్యసభ సభ్యులు డా. లక్ష్మణ్, ఎంపీ రఘునందన్ రావు, ఎమ్మెల్సీ ఏవిన్ రెడ్డి, జానారెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి తదితరులు హాజరయ్యారు.

# ఐజేయూతోనే సమస్యల పరిష్కారం..

## టీయూడబ్ల్యూజే (ఐజేయూ) జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు రాజిరెడ్డి, సుధాకర్.

అక్షర దర్బార్, పరకాల : ఐజేయూ అనుబంధ టియు డబ్ల్యూజే తోనే జర్నలిస్టుల సమస్యల పరిష్కారం సాధ్యమని టీయూడబ్ల్యూజే(ఐజేయూ) హనుమ కొండ జిల్లా అధ్యక్ష, కార్యదర్శులు గడ్డం రాజిరెడ్డి, తోట సుధాకర్ అన్నారు. సోమవారం హనుమకొండ జిల్లా పరకాలలో టీయూడబ్ల్యూజే హనుమకొండ జిల్లా యూనియన్ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ప్రారం భించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జర్న లిస్టుల సంక్షేమానికి ముందుండి పోరాటం సాగిస్తు న్న సంఘం టియుడబ్ల్యూజే (ఐజేయూ) మాత్రమేనని అన్నారు. రానున్న రోజుల్లో వరంగల్ నగరంతో సహా మండల కేంద్రాలలో జర్నలిస్టులందరికీ ఇండ్ల స్థలాలు, ఇండ్లు సాధించేందుకు పోరాడుతామన్నారు. కార్యక్రమంలో టీయూడబ్ల్యూజేరాష్ట్ర ఉపాధ్యక్షులు గాడిపెల్లి మధు, జిల్లా కోశాధికారి బచ్చు పురుషోత్తం, జిల్లా సహాయ కార్యదర్శి గన్ను సంతోష్, కార్యవర్గ సభ్యులు గడ్డం బాలరాజు,అల్లె రామారావు,ముదిగిరి ఓదెలు, తాళ్ల రవి, నాయకులు బొజ్జం శ్రీనివాస్ రెడ్డి, భాస్కర్, పాషా, తదితరులు పాల్గొన్నారు.



# బీఆర్ఎస్ సభను జయప్రదం చేయాలి

## మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి.

అక్షర దర్బార్, పరకాల : ఈ నెల 27న జరిగే బిఆర్ఎస్ రజతోత్సవ సభను విజయవంత చేయాలని పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కోరారు. సోమవారం పరకాల పట్టణ బిఆర్ఎస్ పార్టీ నాయకులతో వారు సన్నాహక సమావేశం నిర్వహిం చారు. ఈ సందర్భంగా మాజీ ఎమ్మెల్యే మాట్లాడుతూ ఈ నెల 27 నిర్వహించే రజతోత్సవ సభ తర్వాత రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వ పతనం ప్రారంభం కానున్నదని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ప్రజ లకిచ్చిన హామీలన్నీ బోగస్ అని తేలిపోయింద న్నారు. బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు కాంగ్రెస్ ప్రభుత్వ మోసాలను ప్రజలకు వివరించాలని కోరారు. రజతో త్సవ సభకు నియోజకవర్గం నుండి 25వేల మంది పార్టీ శ్రేణులు తరలి వెళ్తున్నట్లు తెలిపారు. పార్టీ నాయకులు కొంత కాలం ఓపిగ్గా ఉండాలన్నారు. రానున్న రోజులు బిఆర్ఎస్ పార్టీవేనని అన్నారు. ఎవరి బెదిరింపులకు భయపడాల్సింది లేదన్నారు. మీకు అండగా ఉంటానని హామీ ఇచ్చారు.





# చెరువులను చెరబడుతున్నారు..!

- చెరువుల్లో అడ్డగోలుగా మట్టి తవ్వకాలు
- పోతుల్వాయి శివారు చెరువులో అర్ధరాత్రి జోరుగా తవ్వకాలు
- ప్రశ్నార్థకంగా చెరువుల మనుగడ
- మాకు సంబంధం లేదంటున్న అధికారులు
- సబ్ కలెక్టరైన ప్రత్యేక చొరవ చూపేనా..?

అక్షరదర్బార్, కాటారం : జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాటారం మండలంలోని చెరువులను కొందరు వ్యక్తులు చెరబడుతున్నారు. తమ స్వార్థ ప్రయోజనాల కోసం ప్రకృతి ప్రసాదమైన చెరువులను గుల్ల చేస్తూ సొమ్ముచేసు కుంటున్నారు.సెలవు దినాలు రావడమే ఆలస్యంగా ఎదు రుచూస్తున్న కొందరు అక్రమార్కులు చెరువుల్లో జేసీబీలతో తవ్వుతూ క్యాష్ చేసుకుంటున్నారు.ఇదేంటని ప్రశ్నించా ల్సిన వ్యవస్థ ను కాస్తా వారి తవ్వకాల్లో భాగస్వాములుగా చేరుతుండగా మాకెవ్వరూ అడ్డంటూ అక్రమార్కులు బహి రంగంగా చెరువుల్లో తవ్వకాలు చేపడుతూ ఓపెన్ ఛాలెంజ్ విసురుతున్నారు. ముఖ్యంగా కాటారం మండ లంలోని పోతుల్వాయి శివారు కొత్తచెరువుని ఎవరికిష్టమొ చ్చినట్లుగా వారు ఇష్టారాజ్యంగా చెరుబడుతుంగా ప్రస్తుతం ఆ చెరువు మనుగడ ప్రశ్నార్థకంగా మారింది. గత మూడు రోజులుగా కొందరు వ్యక్తులు జేసీబీల సహాయంతో అర్ధరాత్రుల్లు ట్రాక్టర్ల ద్వారా సుమారు 500 ట్రిప్పుల మట్టిని తరలించినట్లు సమాచారం. ఆ చెరవు మట్టిని తరలించడానికి కొందరు వ్యక్తులు,సంబంధిత అధి కారులు డీల్ కుదుర్చుకుని కాటారం మండలకేంద్రం లోని ఓ కమర్షియల్ ఫ్లాట్ తో పాటు పెట్రోల్ బంక్ కోసం వినియోగించినట్లుగా తెలుస్తోంది.

### - చెరువుల మనుగడ ప్రశ్నార్థకమేనా..!

మంథని నియోజకవర్గంలోని పంటలకు సాగు నీరుని అందించాలనే లక్ష్యంతో చిన్న కాళేశ్వరం పేరుతో ఓవైపు ప్రభుత్వం చెరువులు నింపుతుండగా మరో వైపు కాటారం మండలంలో మాత్రం కొందరు అక్రమార్కులు చెరువు లను చెరిపేస్తున్న తీరు ప్రస్తుతం హాట్ టాపిక్ గా మారింది. ఫలితంగా చెరువులతో ముడిపడిన మత్స్యకా రులు,రైతుల జీననొపాధి ప్రశ్నార్థకంగా మారుతున్నది. ముఖ్యంగా కాటారం మండలంలోని పోతుల్వాయి శివారు కొత్తచెరువు పరిస్థితి అయితే మరీ అధ్వాన్నంగా తయారైం దని అక్కడి గ్రామస్తులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. మా పంట పొలాలకు మట్టి కావాలంటే ముప్పు తిప్పలు పెడుతూ ఆఫీసుల చుట్టూ తిప్పుకునే అధికారులు కాస్తా ఇల్లీగల్ పనుల కోసం మట్టిని తరలిస్తున్న పట్టించుకోక పోవడంలో ఆంతర్యమేమిటని అక్కడి రైతులు ప్రశ్నిస్తు న్నారు. కాగా అభివృద్ధి పనుల పేరుతో కాంట్రాక్టర్లు, వెంచర్ల యజమానులు, కమర్షియల్ ఫ్లాట్ల వ్యక్తులకు మట్టి అవసరమైతే చాలు కొత్తచెరువుపై పడుతూ అడ్డగోలుగా తవ్వుతూ తీసుకెళ్తున్నట్లుగా తెలుస్తోంది. అంతేకాకుండా కాటారం మండలకేంద్రంలోని ఎర్రగుంటపల్లి,అయ్యప్ప టెంపుల్ ,ఆదివారంపేట, గుమ్మళ్లపల్లి, గంగారం తదితర గ్రామాల్లోని చెరువుల్లో అక్రమంగా మట్టిని తరలిస్తున్న ట్లుగా విశ్వసనీ య సమాచారం.ఇలానే ఈ వ్యవహారం కొనసాగితే రాబో యే రోజుల్లో చెరువుల మనగడ ప్రశ్నార్థ కంగా మారే అవకా శాలు లేకపోలేదంటూ పలువురు రైతులు వాపోతున్నారు.

### తవ్వకాలపై మాకు సంబంధం లేదు..

సాధారణంగా చెరువు మట్టి తవ్వకాల పట్ల మేం ఎలాంటి అనుమతులు ఇవ్వడానికి వీలు ఉండదు.అనుమతులు మొత్తం రెవెన్యూ శాఖనే చూసుకోవాల్సి ఉంటుంది.మేం ఇంజనీర్లం కాబట్టి చెరువుకు సంబంధించి తూము, కరక ట్టల, ఇతరత్రా అంశాల లోపాలను మాత్రమే చూసి సరిచే యడం జరుగుతుంది.కాబట్టి మా పని మేం చేస్తున్నాం.ఇది వరకే కొత్త చెరువు విషయంపై తహసీల్దార్,సబ్ కలెక్టర్ కు మేం వినతి పత్రం ఇచ్చాం.

— ఇరిగేషన్ ఏఈ రాజేష్

### చెరువుల బాధ్యత వారిదే..

కాటారం మండలంలోని చెరువులకు సంబంధించిన అన్ని బాధ్యతలు ఇరిగేషన్ శాఖ అధికారులే చూసుకోవాల్సి ఉంటుంది. అందులో మాది ఎలాంటి ప్రమేయం ఉండబోదు.ఒకవేళ చెరు వుల్లో అక్రమ మట్టి దందా జరుగుతున్నట్లయితే సబ్ కలెక్టర్ కు వినతి పత్రం ఇస్తే వారు మాకు ఇచ్చిన నివేదిక ఆధారంగా మేం చర్యలు తీసుకునే అవకాశం ఉంటుంది. కాకపోతే చెరువుల నుం డి మట్టి తీస్తున్న వ్యక్తుల పేరుతో సహా ఫిర్యాదు చేస్తే కచ్చితంగా చర్యలు తీసుకుంటాం.ఇక చెరువు మట్టిని తెచ్చుకున్న మోఖాలో మట్టిని సీజ్ చేసే అర్హత మాకు ఉండదు . ట్రాక్టర్లు తరలించేటప్పుడు పట్టుబడితేనే చర్యలు తీసుకుంటాం.

— కాటారం తహసీల్దార్, నాగరాజు

### - మాకు సంబంధం లేదంటున్న అధికారులు



కాటారం మండలంలోని చెరువుల అక్రమ తవ్వకాల బాగోతంపై ఫిర్యాదు చేస్తున్న ప్రజలకు సంబంధిత శాఖల అధికారులు దిమ్మతిరిగే సమాధానాలు ఇస్తున్నట్లుగా తెలుస్తోంది.చెరువులకు సంబంధించి మాకంటే మాకు సంబంధం లేదని సంబంధిత శాఖ అధికారులే అని ఓ శాఖ అధికారులు,మాక్కూడా సంబంధం లేదని ఆ శాఖనే అంతా చూసుకోవాల్సి ఉంటుందని మరో శాఖ అధికారులు సమాధానాలు ఇస్తున్నట్లుగా సమాచారం. అయితే దీన్నే అదునుగా మలుచుకుంటున్న అక్రమార్కులు ఇక తాము ఆడిందే ఆటగా పాడిందే పాటగా యథేచ్ఛగా చెరువుల్లో మట్టి తవ్వకాలు చేపడుతుండడం గమనార్హం. గతంలో చెరువుని ముట్టాలంటేనే భయపడే స్థాయి నుండి ప్రస్తుతం ఏ పనికైనా చెరువు ఉంది కదా అని దిగజారిన స్థాయి పట్ల మండలంలోని ప్రజానికం పెదవి విరుస్తున్నారు. ఇప్పటికైనా జిల్లా కలెక్టర్ లేదా కాటారం సబ్ కలెక్టర్ అయినా ప్రత్యేక చొరవ తీసుకుని చెరువులను పరిరక్షించాలని పలువురు కోరుతున్నారు.కాగా కొత్త చెరువు మట్టి తతంగంపై అక్షర దర్బార్ సంబంధిత అధికారులను ఫోన్లో వివరణ కోరగా వారి మాటల్లోనే విందాం....

# తల్లి జ్ఞాపకార్థంగా చలివేంద్రం ఏర్పాటు

అక్షర దర్బార్, శాయంపేట : శాయంపేట మండలం పత్తిపాక గ్రామానికి చెందిన చిట్టి రెడ్డి విజయలక్ష్మి అనారో గ్యంతో మృతి చెందారు. కాగా, ఆమె కుమారులు చిట్టిరెడ్డి విజయ్, అజయ్ గ్రామంలో తల్లి పేరున సేవా కార్యక్రమా లకు శ్రీకారం చుట్టారు. గ్రామంలో చలివేంద్రం ఏర్పాటు చేశారు. ప్రతిరోజు 200 నుండి 400 మజ్జిగ ప్యాకెట్లు పంపిణీ చేసేలా ఏర్పాట్లు చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ.. పేదల పిల్లల చదువు, గ్రామ అభివృద్ధి, చిన్నపిల్లల ఆపరేషన్ల విషయంలో తమవంతుగా సహకారం అందిస్తామని అన్నారు. కార్యక్రమంలో మాజీ



ఎంపిటిసి గజ్జి ఐలయ్య,చిట్టి రెడ్డి జంగారెడ్డి,చల్లరాజిరెడ్డి, మాజీ సర్పంచ్ పెద్దిరెడ్డి రాజిరెడ్డి, మాజీ సర్పంచ్ చిట్టి రెడ్డి రాజిరెడ్డి, గుర్రం రమేష్, జలంధర్ రెడ్డి, ఉమ్మడి రమేష్, భద్రయ్య నాలుక వెంకటేష్, సురేందర్, అంకెశ్వర మొగిలి, బోయిన అశోక్, బోయిన ఓదెలు, బోయిని పైడి, బగ్గి పైడి పాల్గొన్నారు.

# శంకర్ నాయక్ కు అస్వస్థత

## మాజీ మంత్రి సత్యవతి పరామర్శ

అక్షరదర్బార్, మహబూబాబాద్ : మహబూబాబాద్ మా జీ ఎమ్మెల్యే బానోత్ శంకర్ నాయక్ అస్వస్థతకు గుర య్యారు. హనుమకొండలోని రోహిణి ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నారు. మాజీమంత్రి సత్యవతి రాథోడ్ సోమవారం శంకర్‌నాయక్‌ను పరామర్శించారు. ఆరో గ్యంపై వాకబు చేశారు. చికిత్స తర్వాత తాను ఆరోగ్యం గానే ఉన్నానని శంకర్ నాయక్ చెప్పారు. తగినంత విశ్రాంతి తీసుకుని మళ్లీ కార్యక్షేత్రంలోకి రావాలని సత్య వతి రాథోడ్ కోరారు. ఆమె వెంట ఎమ్మెల్యే సతీమణి డాక్టర్ సీతామహాలక్ష్మి, మాజీ ఓడిసిఎంఎస్ చైర్మన్ మ హేందర్ రెడ్డి, మానుకోట బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ లూనావత్ అశోక్ నాయక్ తదితరులున్నారు.

సోమవారం
07.04.2025
www.aksharadarbar.com
అక్షర దర్బార్
voice of the people
తెలుగు దినపత్రిక



## ఆదమరిస్తే..అంతే..!

- ప్రమాదకరంగా రోడ్డు పక్కన గుంత
- పట్టించుకోవాలంటున్న స్థానికులు

అక్షర దర్బార్,కాటారం : కాటారం మండలకేంద్రం లోని ప్రధాన రహదారికి ఆనుకుని ఓ పెద్ద గుంత రూపంలో ప్రమాదం పొంచి ఉంది. మంథని వైపు వెళ్లే రోడ్డులో పెద్ద గుంత దర్శనమిస్తుండగా అసలు దాన్ని పట్టించుకునే నాథుడే కరువయ్యాడు. ఈ ప్రధాన రహదారి గుండా నిత్యం వందలాది వాహనాలు వెళ్తూ ఉండగా ఎప్పుడూ ఏ ప్రమాదం సంభవిస్తుందోనని తెలిసిన స్థానికులు భయాందోళనలకు గురవుతున్నారు. మరీ ముఖ్యంగా వైన్ షాపునకు అతి సమీపంలోనే ఉండడంతో మందుబాబులకు పెద్ద ప్రమాద గండంగా మారనున్నది. రాత్రి వేళల్లో కనబడకుండా మరణ చిహ్నంగా పొంచి ఉన్నది. అటుగా వెళ్లే ప్రయాణికులు పక్కకు ఆపుకుందామని ప్రయత్నించినా పెద్ద ప్రమాదానికి గురికాకతప్పదని పలువురు అభిప్రాయపడుతున్నారు. సంబంధిత అధికారులు స్పందించి గుంతని పూడ్చి వేయాలని స్థానికులు కోరుతున్నారు.



## తిరుమలాపురం కాంగ్రెస్ యూత్ కమిటీ ఎన్నిక

అక్షర దర్బార్, చిట్యాల : చిట్యాల మండల యూత్ కాంగ్రెస్ అధ్యక్షులు అల్లకొండ కుమార్ అధ్యక్షతన తిరుమలాపురం యూత్ గ్రామ కమిటీని ఎన్నుకున్నారు. అధ్యక్షుడిగా : కంచర్ల రాంబాబు, ఉపాధ్యక్షులుగా గద్దల రాజు, చెన్న శ్రీకాంత్, వర్కింగ్ ప్రెసిడెంట్ గా కంచు తిరుపతి, ప్రధాన కార్యదర్శిగా ఆరెల్లి సురేష్, జెన్నె సాగర్, ప్రచార కార్యదర్శి ఆరెల్లి రామ్ చరణ్ (బన్నీ), సహాయ కార్యదర్శిగా గోపగాని మనోహర్, గజ్జి తిరుపతి, కోశాధికారిగా నగరపు సాయి, సోషల్ మీడియా గోపగాని మహేష్, కార్యవర్గ సభ్యులుగా జంగంపెల్లి పవన్. కాలవేనీ నవీన్ గజ్జి నరేష్ జెన్నె సంజీవ్, దాసారపు సురేష్ తోట వెంకన్న నల్ల రాకేష్ కాలవేణి దినేష్ గోపగాని రజనీకాంత్ నార్లపురం రాజీరు కంచు దినేష్ జెన్నె ప్రశాంత్ జెన్నె అశోక్ లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు అల్లకొండ కుమార్ తెలిపారు. కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షులు గజ్జి రవి, గోపగాని శివకృష్ణ, ఎలగొండ చిరంజీవి, గోల్కొండ నాగరాజు, గోపగాని వెంకటేశ్వర్లు, ఆరెల్లి సదానందం, కంచర్ల కిట్టు, ఎలగొండ శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# పేదోడి ఆకలి తీర్చడమే ధ్యేయం

### నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి
### ఖానాపురంలో సన్న బియ్యం పంపిణీ

అక్షర దర్బార్ , ఖానాపురం/నర్సంపేట : పేదవాడి ఆకలి తీర్చడమే కాంగ్రెస్ ప్రభుత్వ ధ్యేయమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట నియోజకవర్గం ఖానాపురం మండల కేంద్రంలో రేషన్ షాపుల్లో పేదలకు సన్న బియ్యం పంపిణీ కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. మండల కేంద్రానికి చెందిన ముస్తఫా ఇంట్లో ఎమ్మెల్యే అధికారులతో కలిసి సన్న బియ్యంతో వండిన భోజనం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మాట్లాడుతూ ప్రభుత్వ సంక్షేమ పథకాలు పేద ప్రజల జీవితాల్లో వెలుగులు నింపుతున్నాయని అన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ పాలాయి శ్రీనివాస్, ఆర్డిఓ ఉమారాణి, తాసిల్దార్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

### మహిళల ఆర్థిక అభివృద్ధే లక్ష్యం

మహిళల ఆర్థిక అభివృద్ధే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యమని నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేట పట్టణంలోని ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో నియోజకవర్గంలోని 5114 సహాయక



సంఘాలకు రూ.11 కోట్ల 50 లక్షల 78వేల 490 వడ్డీ లేని రుణాలు చెక్కులను అధికారులతో కలిసి ఎమ్మెల్యే పంపిణీ చేశారు. కాగా నర్సంపేట నియోజకవర్గంలో మంజూరైన 6 బస్సులను మండలానికి ఒకటి చొప్పున ప్రతీ మండల సమాఖ్యకు రూ.30 లక్షల సబ్సిడీ చెక్కు అందించారు. చెన్నారావుపేట మండలంలోని అక్షయ మహిళా రైతు ఉత్పత్తి సంఘానికి, ఖానాపురం భారతీయ మహిళ రైతు ఉత్పత్తి సంఘానికి గోదాంల నిర్మాణం కోసం రూ.30 లక్షల( ఒక్కొక్కటి రూ.15 లక్షల చొప్పున) చెక్కులను సంఘాల బాధ్యులకు అందించారు. కార్యక్రమంలో అడిషనల్ డీఆర్డీఓ రేణుకాదేవి,ఆర్డీవో ఉమారాణి,మార్కెట్ చైర్మన్ పాలాయి శ్రీనివాస్,డీపీఎంలో



దయాకర్, సరిత, అనిత పాల్గొన్నారు.

### ఇందిరమ్మ ఇండ్లకు భూమిపూజ

నర్సంపేట రూరల్ మండలం పర్శనాయక్ తండాలో, ఖానాపురం మండలం రాగంపేటలో ఇందిరమ్మ ఇళ్లకు ఎమ్మెల్యే ముఖ్యఅతిథిగా హాజరై ముగ్గు పోసి ఇండ్ల నిర్మాణాలను ప్రారంభించారు. అర్హులైన ప్రతి ఒక్కరికి ఇందిరమ్మ ఇల్లు మంజూరు చేస్తామని దశాల వారీగా ఇల్లు నిర్మించుకోవాలని సూచించారు . కార్యక్రమంలో నర్సంపేట మార్కెట్ చైర్మెన్ పాలాయి శ్రీనివాస్,ఆర్డీవో ఉమారాణి,తహసీల్దార్ రాజేష్,హౌసింగ్ డీఈ విష్ణువర్ధన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## మీ ప్రేమానురాగాలకు మేం సేవకులం

- దుద్దిళ్ల శ్రీనుబాబు
- హాజరైన కలెక్టర్ రాహుల్ శర్మ

అక్షర దర్బార్, కాటారం:మంథని నియోజకవర్గంలోని ప్రజల ప్రేమానురాగాలకు ఎప్పుడూ దుద్దిళ్ల కుటుంమంతా సేవకులుగా ఉంటామని రాష్ట్ర ఐటీ మినిష్టర్ దుద్దిళ్ల శ్రీధర్ బాబు సోదరుడు దుద్దిళ్ల శ్రీను బాబు పేర్కొన్నారు.సోమవారం కాటారం మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ప్రాథమిక పాఠశాల లో దుద్దిళ్ళ శ్రీపాద రావు గారి 26వ వర్ధంతి సందర్భంగా పుష్పగిరి ఆసుపత్రి ఆధ్వర్యం లో ఉచిత కంటి చికిత్స శిబిరం ఏర్పాటు చేశారు. కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ముఖ్యఅతిథిగా హాజరై శ్రీపాద రావు చిత్రపటానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈ సందర్భంగా శ్రీను బాబు మాట్లాడుతూ కంటి చూపు లోపం ఉన్న ప్రతి ఒక్కరు వచ్చి కంటి పరీక్ష చేసుకో



వాలన్నారు. చికిత్స అవసరం ఉన్న ప్రతి ఒకరికి ఉచితంగా వైద్య సేవలు అందించి కంటి అద్దాలు కూడా ఇస్తారని తెలిపారు. కార్యక్రమం లో డీఎంహెచ్వో మధుసూధన్, కాటారం వైద్యాధికారి మంతెన మౌనిక, కాటారం మాజీ ఎంపీపి పంతకాని సమ్మయ్య, మాజీ ఎంపీటీసి జాడి మహేశ్వరి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కోట రాజబాపు, కాటారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు వేమూనూరి ప్రభాకర్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.



పనులను పరిశీలిస్తున్న కలెక్టర్ రాహుల్ శర్మ

## మే 4లోగా పుష్కరాల పనులకు పూర్తి చేయాలి

- జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ
- కాళేశ్వరంలో సరస్వతి పుష్కరాల పనుల పరిశీలన

అక్షర దర్బార్, కాటారం: కాళేశ్వరంలో జరిగే సరస్వతి పుష్కరాల పనులు మే 4లోగా పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ అధికారులను ఆదేశించారు. సోమవారం కాళేశ్వరంలో కలెక్టర్ రాహుల్ శర్మ పర్యటించారు. మే నెలలో నిర్వహించే సరస్వతి పుష్కరాలకు వచ్చే భక్తుల సౌకర్యార్థం జరుగుతున్న నిర్మాణ పనులను పరిశీలించారు. మొదటగా విఐపి ఘాట్ వద్ద జరుగుతున్న ర్యాంప్ నిర్మాణం, సరస్వతి దేవి విగ్రహ ఏర్పాటుకు జరుగుతున్న నిర్మాణ పనులను, శాశ్వత ప్రాతిపదికన నిర్మిస్తున్న మరుగుదొడ్ల పనులను పరిశీలించి, అక్కడి నుండి ప్రధాన ఘాట్ వద్ద జరుగుతున్న మరుగుదొడ్ల పనులను, విద్యుత్ స్థంబాల ఏర్పాటు, పుష్కర ఘాట్లలో స్నానఘట్టాలు, నిర్మాణ పనులను ఆర్ డబ్ల్యు ఎస్ ద్వారా నిర్మిస్తున్న మంచినీటి ట్యాంక్ నిర్మాణ పనులను పరిశీలించి అధికారులకు పలు సూచనలు చేశారు. అనంతరం ఈ.ఓ కార్యాలయంలో అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ విజయ లక్ష్మి, డీపీఓ నారాయణ రావు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఇరిగేషన్ అధికారులు, దేవస్థానం ఈ.ఓ మహేష్, తదితరులు పాల్గొన్నారు.

## దాహార్తిని తీర్చేందుకే చలివేంద్రం

- మచ్చ శీను ఆధ్వర్యంలో ఏర్పాటు
- ప్రారంభించిన డీఎస్పీ పార్థసారథి

అక్షరదర్బార్, మరిపెడ: మండుతున్న ఎండలకు ప్రజలకు దాహార్తిని తీర్చేందుకు బురహాన్ పురం తాజా మాజీ సర్పంచ్ మచ్చ శ్రీను, పద్మావతి దంపతుల సహకారంతో చలివేంద్రాన్ని ఏర్పాటు చేసినట్లు డీఎస్పీ కొండం పార్థసారథి తెలిపారు. సోమవారం మరిపెడ మున్సిపల్ కేంద్రంలో చలివేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. వేసవిలో పట్టణ కేంద్రానికి వచ్చే ప్రజల దాహార్తిని తీర్చేందుకు వాటర్ తో పాటు మజ్జిగను పంపిణీ చేస్తారన్నారు. ఈ వేసవి కాలం మొత్తం సుమారు రూ.10 లక్షలు అవుతుందన్నారు. కార్యక్రమంలో ఆర్యవైశ్య సంఘం జిల్లా అధ్యక్షుడు



తల్లాడ వెంకట రామారావు, మచ్చ వెంకటరామ నరసయ్య, ఉప్పల వెంకటేశ్వర్లు, సోమా కిరణ్ కుమార్, పువ్వాడ హరిప్రసాద్, తల్లాడ సురేష్, బుద్ధా శ్రీనివాస్, కందిబండ ప్రసాద్, ఉప్పల వెంకన్న, తల్లాడ లోహిత్, గంధసిరి కృష్ణ, ఆర్యవైశ్య సోదరులు పాల్గొన్నారు.

# రూ.653 కోట్లతో టెండర్

- దాఖలుకు తుది గడువు ఈ నెల 24వ తేదీ
- గూడప్పాడ్ - చెల్పూర్ వరకు 41 కి.మీ ఫోర్ లేన్ రోడ్డు
- రెండు వైపులా తొమ్మిదేసి మీటర్ల వెడల్పుతో రహదారి
- రోడ్డు మధ్యలో 1.5 నుంచి 2 మీటర్ల వెడల్పు డివైడర్
- వాగులపై వేర్వేరుగా ఔట్ ఇన్ బ్రిడ్జిలు
- మోరంచ వాగుపై పెరగనున్న వంతెనల హైట్
- మెయిన్ విలేజ్ ల వద్ద సెంట్రల్ లైటింగ్



అక్షరదర్బార్, హనుమకొండ:
సిరొంచ– గూడప్పాడ్ (ఆత్మకూర్) 363 నేషనల్ హైవే లో చెల్పూర్ నుంచి గూడప్పాడ్ వరకు ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణం కోసం రూ.653 కోట్లతో నేషనల్ హైవే (ఎన్ హెచ్) అధికారులు టెండర్ పిలిచారు. టెండర్ బిడ్ దాఖలు తుది గడువు ఈ నెల 24వ తేదీగా ప్రకటించారు. 41 కిమీ ఫోర్ లేన్ రోడ్డు, మధ్యలో డివైడర్, మెయిన్ విలేజీల వద్ద సెంట్రల్ లైటింగ్, మోరంచ, చలి వాగులపై వంతెనల నిర్మాణం తదితర పనులను టెండర్ లో ప్రస్తావించారు. బడా కాంట్రాక్టు సంస్థలు ఈ టెండర్ దక్కించుకునే ప్రయత్నాల్లో ఉన్నట్లు తెలిసింది. ఈ నేపథ్యంలో 24వ తేదీ తర్వాతే రూ.653 కోట్లతో చెల్పూర్ – గూడప్పాడ్ ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనుల టెండర్ ఏ కాంట్రాక్టు సంస్థకు దక్కిందనేది వెల్లడి కానుంది. టెండర్ ప్రక్రియ ముగియగానే దీన్ని పొందిన కాంట్రాక్టు సంస్థ అగ్రిమెంట్ చేసుకుని త్వరలోనే పనులను ప్రారంభించే అవకాశం ఉంది.

### - 41 కి.మీ ఫోర్ లేన్

363 నేషనల్ హైవే లో చెల్పూర్ నుంచి గూడప్పాడ్ వరకు 41 కిమీ ఫోర్ లేన్, మధ్యలో డివైడర్ నిర్మించేందుకు కొద్ది నెలల క్రితం ప్రభుత్వం రూ.653 కోట్లు మంజూరు చేసిన విషయం తెలిసిందే. ఈ నిధులతో 41 కిమీ ఫోర్ లేన్ రోడ్డు, మధ్యలో మేజర్ విలేజ్ ల వద్ద ఒకటిన్నర, ఇతర చోట్ల రెండు మీటర్ల వెడల్పుతో డివైడర్, మేజర్ విలేజ్ ల వద్ద సెంట్రల్ లైటింగ్ సిస్టం, 41కిమీ ఫోర్ లేన్ రోడ్డులో డివైడర్ కు రెండువైపులా తొమ్మిదేసి మీటర్ల వెడల్పుతో రోడ్డు నిర్మించాలని నిర్ణయించింది. ఈ రోడ్డులో భూపాలపల్లి మండలం మోరంచపల్లి వద్ద గల మోరంచ, పరకాల పట్టణం వద్ద గల చలివాగుపై ఇన్, అవుట్ వంతెనలు నిర్మాణం జరగనుంది. రెండేళ్ల క్రితం వరదలు మోరంచపల్లిని ముంచెత్తిన దరిమిలా మోరంచవాగుపై రెండు మీటర్ల ఎత్తు పెంచి ఇన్ ఔట్ వంతెనలు నిర్మించాలని నేషనల్ హైవే అధికారులు నిర్ణయించారు. కొద్ది నెలల క్రితమే నిధులు మంజూరైనప్పటికీ డీపీఆర్, ఎస్టీ మేట్ తయారు చేసి నేషనల్ హైవే అధికారులు తాజాగా రూ.653 కోట్లతో టెండర్ పిలిచారు.

### - ఎమ్మెల్యే జీఎస్సార్ చొరవ

ప్రస్తుతం రాకపోకలకు తీవ్ర అంతరాయం కలుగుతున్న దృష్ట్యా ఈ నిధులతో వెంటనే చెల్పూర్– గూడప్పాడ్ ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనులు చేపట్టాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు ప్రభుత్వంపై ఒత్తిడి తెస్తున్నారు. ఈ పనులపై మొదటి నుంచి ప్రత్యేక చొరవ చూపుతున్న ఆయన నేషనల్ హైవే అధికారులతోనూ మాట్లాడి సాధ్యమైనంత త్వరలో ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనులు మొదలుపెట్టాలని కోరుతున్నారు. ఈ క్రమంలో నేషనల్ హైవే అధికారులు టెండర్ పిలిచిన దృష్ట్యా త్వరలోనే చెల్పూర్– గూడప్పాడ్ ఫోర్ లేన్ రోడ్డు నిర్మాణ పనులు ప్రారంభమయ్యే అవకాశం ఉంది. ఇందులో భాగంగా పరకాల పట్టణంలోనూ ఎన్ హెచ్ పై సెంట్రల్ లైటింగ్ నిర్మాణం జరగనుంది.



# నిర్లక్ష్యం తగదు

* ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణంలో వేగం పెంచాలి
* అధికారుల కు కలెక్టర్ ప్రావీణ్య ఆదేశాలు

అక్షరదర్బార్, హనుమకొండ: హనుమకొండ జిల్లా పరిధిలోని ఆయా మండలాల్లో ఎంపిక చేసిన గ్రామాల్లో ప్రారంభమైన ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలని కలెక్టర్ ప్రావీణ్య అధికారులను ఆదేశించారు. సోమవారం జిల్లా కలెక్టరేట్ లోని మినీ కాన్ఫరెన్స్ హాల్ లో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులు, 2 బీహెచ్ కే ఇళ్ల పురోగతిపై వివిధ శాఖల అధికారులతో సమీక్ష నిర్వహించారు. జిల్లాలోని ఆయా మండలాల్లోని ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం ఎంత వరకు వచ్చాయి ? బేస్మెంట్ దశలో ఉన్నవి ఎన్ని? ఏవైనా ఇబ్బందులు ఎదురవుతున్నాయా ? తదితర వివరాలను అధికారులు కలెక్టర్‌కు వివరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ ప్రావీణ్య మాట్లాడుతూ పురోగతిలో ఉన్న ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణానికి కావాల్సిన ఇసుక కూపన్లు అధికారులు అందజేయాలని అన్నారు. నిర్మాణంలో ఉన్న ఇందిరమ్మ ఇండ్లను వారంలో మూడు రోజులు అధికారులు పర్యవేక్షించాలన్నారు. బేస్మెంట్ వరకు వచ్చిన వాటికి బిల్లుల చెల్లింపునకు పంపాలని అన్నారు. అదేవిధంగా లబ్ధిదారులుగా ఉన్న పురుషుల కుటుంబాలకు చెందిన వాటిలో రేషన్ కార్డులో ఉన్న మహిళ పేరును ఖరారు చేస్తూ జాబితాను సమర్పించాలని అన్నారు. సమావేశంలో జిల్లా అదనపు కలెక్టర్ వెంకట్ రెడ్డి, జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి మేన శ్రీను, జిల్లా హౌసింగ్ అధికారి రవీందర్, అడిషనల్ డీఆర్డీవో శ్రీనివాసరావు, ఎంపీడీవోలు, ఇతర అధికారులు పాల్గొన్నారు.

### బదిలీల నిర్ణయాన్ని వెనక్కు తీసుకోవాలి

పంచాయతీ కార్యదర్శుల బదిలీల నిర్ణయాన్ని వెంటనే వెనక్కు తీసుకోవాలని టీఎన్జీవీఎస్ యూనియన్ అధ్యక్షులు ఆకుల రాజేందర్ కోరారు. ఈ మేరకు హనుమకొండ జిల్లా పంచాయతీ కార్యదర్శులు పెద్ద సంఖ్యలో కలెక్టర్ ప్రావీణ్యను కలెక్టరేట్ కార్యాలయంలోని గ్రీవెన్స్ సెల్‌లో కలిసి విజ్ఞప్తి చేశారు. ఈ సందర్భంగా ఆకుల రాజేందర్ మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎక్కడలేని విధంగా ఉమ్మడి వరంగల్ జిల్లాలోనే పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయాలని చూడడం సరి కాదని, ఎనిమిది నెలల క్రితమే సాధారణ బదిలీల్లో భాగంగా పెద్ద సంఖ్యలో పంచాయతీ కార్యదర్శులను బదిలీ చేయడం జరిగిందని తిరిగి మరల బదిలీలు చేయడం వల్ల కార్యదర్శులు అనేక ఇబ్బందులకు గురవుతారని పేర్కొన్నారు. కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి బైరి సోమయ్య, అసోసియేట్ అధ్యక్షులు పుల్లూరు వేణుగోపాల్, కోశాధికారి పనికెల రాజేష్ తదితరులు పాల్గొన్నారు.



# గవర్నర్ ను కలిసిన రెడ్ క్రాస్ సభ్యులు

అక్షరదర్బార్, భద్రాచలం: భద్రాచలం రెడ్‌క్రాస్ సొసైటీ టీం సభ్యులు రాష్ట్ర గవర్నర్ జిష్ణుదేవ్ వర్మను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇవాళ రాములవారిని దర్శించుకునేందుకు వచ్చిన ఆయన్ను రాష్ట్ర మంత్రి తుమ్మల నాగేశ్వర్ రావు ఆధ్వర్యంలో భద్రాచలం ఐటీసీ వద్ద కలిశారు. సమాజిక సేవలను మరింత బలోపేతం చేయాలని, సేవా కార్యక్రమాలను రైడ్‌క్రాస్ మరింత ముందుకు తీసుకెళ్లాలని ఆయన సూచించారు.




# 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నులు లక్ష్యం

- జిల్లాలో మొత్తం 182 కొనుగోలు కేంద్రాలు ..
- యాసంగి ధాన్యం కొనుగోలుకు ఏర్పాట్లు
- వరంగల్ కలెక్టర్ డాక్టర్ సత్య శారద

అక్షరదర్బార్, వరంగల్: యాసంగి ధాన్యం కొనుగోలు కోసం అవసరమైన ఏర్పాట్లు పూర్తి చేసినట్లు జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద అన్నారు. యాసంగి ధాన్యం కొనుగోలు ఏర్పాట్లపై సోమవారం కలెక్టరేట్లో అదనపు కలెక్టర్ సంధ్యారాణితో కలసి సహకార శాఖ, ఐకేపి, రెవెన్యూ, వ్యవసాయశాఖ అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. జిల్లాలో 2024 –25 సంవత్సరానికి జిల్లాలో సుమారు 182 ధాన్యం కొనుగోలు కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. లక్ష 90 వేల మెట్రిక్ టన్నుల సన్నరకం, 30 వేల మెట్రిక్ టన్నుల దొడ్డు రకం ధాన్యం.. మొత్తం 2 లక్షల 20 వేల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు లక్ష్యంగా పెట్టుకున్నామని తెలిపారు. 107 ధాన్యం కొనుగోలు కేంద్రాలు సహకార శాఖ ఆధ్వర్యంలో, ఐకేపీ ఆధ్వర్యంలో 60 కొనుగోలు కేంద్రాలు, 2 మెప్మా కొనుగోలు కేంద్రాలు, ఎఫ్ పి ఓ ఆధ్వర్యంలో 13 కేంద్రాలు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. యాసంగిలో జిల్లాలో పండిన ప్రతి ధాన్యం గింజ కొనుగోలు కోసం అవసరమైన అన్ని ఏర్పాట్లు పూర్తి చేయాలని సూచించారు.

Printed, Published & Owned by VEMULA RAJESHWER RAO, printed at VR PUBLICATIONS, H.NO 7-1-364/16/A, Sriram Nagar, padmakshi gutta colony, Hanamkonda, Pin 506001, Telangana State. Editor : VEMULA RAJESHWER RAO, email : akshardarbarnews@gmail.com, office No : 7680992278★ RNI NO. TELTEL/2022/81915